# MoU with Sasi Engg. College – 04.11.2022

The Department of Physics & Electronics built up an memorandum of understanding with Sasi Institute of Technology Engineering(Autonomous), Tadepalligudem, on 4th November 2022 thereby general agreement to foster cooperation to enhance the services offered to Staff and Students in the area of Research and Development. Both parties agree to encourage the curricular and co curricular activities based on their respective Research & Development and extension needs. Both Parties came to an understanding to collaborate and guide each other in establishing incubation centers and start-ups in their areas of expertise whenever the need arises.


సాక్షి

**రాజా కళాశాలతో శశి ఎంఓయూ**

పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న శశి వైస్‌చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ

తాడేపల్లిగూడెం: పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాకినాడతో పట్టణంలోని శశి ఇంజినీరింగ్ కళాశాల శనివారం ఒప్పందం కుదుర్చుకుంది. పరిశోధన గ్రాంటు, విద్యార్థులకు అతిథి ఉపన్యాసం కోసం, ఉపాధ్యాయుల బదిలీ, శశి కళాశాలలో పరిశోధన కేంద్రం వినియోగించుకోవడం కోసం ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. రీసెర్చ్ ప్రాజెక్టులను చేసుకోడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు శశి ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. డీన్ ఆర్అండ్‌డీ సీహెచ్ శ్రీనివాసు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.తిరుపాయం, కళాశాల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ABN ఆంధ్రజ్యోతి

ఒప్పంద పత్రం మార్చుకుంటున్న దృశ్యం

**శశి ఇంజనీరింగ్ కళాశాలతో ఎంవోయూ**

తాడేపల్లిగూడెం రూరల్, నవంబరు 5: శశి ఇంజనీరింగ్ కళాశాలతో పిఠాపురం, కాకినాడ డిగ్రీ కళాశాలలు శనివారం అవగాహన (ఎంవోయూ) ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. పరిశోధనా గ్రాంట్, విద్యార్థులకు అతితిథి ఉపన్యాసం కోసం అధ్యాపకుల బదిలీలపై కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ ఇమ్మానియేల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. తిరుపాయం, శ్రీనివాస్ ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. దీంతో విద్యార్థులు చివరి సంవత్సరం చివరిదశ రిసెర్చ్ ప్రాజెక్టులను చేసుకునేందుకు, అధ్యాపకులు గెస్ట్ లెక్చర్ ఇచ్చేందుకు అవకాశం కలుగుతుంది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్‌చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, డైరెక్టర్ కె. భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# ఇంజినీరింగ్ కాలేజీని పరిశోధనా కేంద్రంగా ఒప్పందం



తాడేపల్లిగూడెం నవంబర్ 5 (ప్రభాన్యూస్ ) శశి ఇంజనీరింగ్ కాలేజీలో పరిశోధన చేసుకోవడానికి ఒప్పందం కుదిరింది. ఈ మేరకు తాడేపల్లిగూడెం శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల, పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాకినాడ మధ్య శనివారం అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో పరిశోధన గ్రాంట్ నిమిత్తం, విద్యార్థులకు అతిథి ఉపన్యాసం కోసం ఉపాధ్యాయుల బదిలీ చేసుకోవచ్చు. అంతేకాకుండా శశి ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న పరిశోధన కేంద్రాన్ని ఉపయోగించుకుని డిగ్రీ కళాశాల విద్యార్థుల చివరి దశ రీసెర్చ్ ప్రాజెక్ట్ లను చేసుకునేలా ఒప్పందం కుదిరింది. ఈ రెండు కళాశాలలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని శశి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ ఇస్మాయిల్, డీన్ ఆర్. డి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాయం తెలిపారు.కళాశాల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాల కృష్ణ వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ డైరెక్టర్ డాక్టర్ కె. భాను ప్రసాద్ లు పాల్గొన్నారు.

Date: 06/11/2022, Edition: West Godavari, Page: 2
Source : https://epaper.prabhanews.com/